## Chess Festival České Budějovice GM

Last update 07.07.2019 14:42:27, Creator/Last Upload: czech republic licence 72

## Player info



| | |
|---|---|
| Name | Dhulipalla Bala Chandra Prasad |
| Title | IM |
| Starting rank | 1 |
| Rating | 2419 |
| Rating national | 0 |
| Rating international | 2419 |
| Performance rating | 2497 |
| FIDE rtg +/- | 9,1 |
| Points | 5 |
| Rank | 3 |
| Federation | IND |
| Club/City | India |
| Ident-Number | 0 |
| Fide-ID | 25005812 |
| Year of birth | 1996 |

# అంతర్జాతీయ చెస్ పోటీల్లో కెఎల్ వర్సిటీ విద్యార్థికి కాంస్యం

**ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్**

కెఎల్ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ ఇంగ్లీష్ విభాగానికి చెందిన డి.బాలచంద్ర ప్రసాద్ అంతర్జాతీయ చదరంగ పోటీల్లో సత్తా చాటాడని విద్యార్థి విభాగ సంక్షేమ అధిపతి డీన్ డాక్టర్ హబీబుల్లా ఖాన్ బుధవారం తెలిపారు. జూన్ 29 నుంచి జూలై 7 వరకు సిజేడ్ఈసీహెచ్ రిపబ్లిక్‌లో నిర్వహించిన చదరంగం ఉత్సవాల్లో పాల్గొని కాంస్య పతకం గెలుపొందాడని తెలిపారు. ఈ సందర్భంగా బాలచంద్రను ఉపకులపతి డాక్టర్ ఎల్ఎస్-ఎస్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. జులై 13 నుంచి 15 వరకు గ్రీసు దేశంలో జరిగిన 12వ పలేవుచౌరా చెస్ పోటీల్లో, జులై 20 నుంచి 31వ తేదీ వరకు స్విజ్జర్లాండ్లో జరిగిన 52వ అంతర్జాతీయ బైల్ అంతర్జాతీయ మాస్టర్ చదరంగం ఫెస్టివల్‌లో, ఆగస్టు 5 నుండి 12వ తేదీ వరకు పోలాండ్‌లో జరిగిన 3వ అంతర్జాతీయ ఐరినా వరాకోమస్క మెమోరియల్ పోటీలలో పాల్గొన్నాడని తెలిపారు. పతకం గెలిచిన డి.బాలచంద్ర ప్రసాద్‌కు విశ్వవిద్యాలయం అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కోనేరు రాజా హరిన్, కోనేరు లక్ష్మణ్ హావీష్, కార్యదర్శి కోనేరు శివ కాంచనలత, ప్రో ఛాన్సలర్ ఈదర వెంకట్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ.రామ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఆర్ లక్ష్మీకాంతం, అసోసియేట్ డీన్(ఆటలు, క్రీడలు) డాక్టర్ కె.హరికిషోర్, వ్యాయామ అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



బాలచంద్రప్రసాద్‌ను అభినందిస్తున్న విశ్వ విద్యాలయ యాజమాన్యం